నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం ఆగస్టు 13, 2024 www.navatelangana.com

14న నగర బంద్ పిలుపుపై భిన్నాభిప్రాయాలు

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు ఆటంకం కలిగే అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్నట్టు ఆరోపిస్తూ ఈ నెల 14న నగరం బంద్‌కు హిందూ ఐక్య వేదిక నాయకులు పిలపునిచ్చారు. నగరంలో సోమవారం సమావేశం ఏర్పాటు ఈ మేరకు బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాగా బంద్ పిలుపుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. 15వ తేదీనా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో 14న ఏర్పాట్లు చేసుకుంటారు. స్కూళ్లల్లో విద్యార్థులు ఉత్సాహంతో జెండాలు అంటిపెడుతూ తరగతి గదులను ముస్తాబు చేసుకుంటారు. అదే రోజు బంద్‌కు పిలుపునివ్వడంతో వేడుకల ఏర్పాట్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని, కావున బంద్‌ను మరోరోజుకు మార్చాలని పలువురు కోరుతున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరుల త్యాగాలను స్మరించుకుంటు దేశ ఐక్యతను, దేశభక్తిని చాటిచెప్పాలని పిలుపునిస్తూ ప్రధాని మోడీ హర్ ఘర్ తిరంగా కు పిలుపు నివ్వగా ఆ కార్యక్రమానికి సైతం ఆటంకం కలిగే అవకాశం ఉన్నట్టు పలువురు పేర్కొంటున్నారు.

ప్రజావాణిలో రైతు ఆత్మహత్యయత్నం

- పెద్దకొడప్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో ఘటన
- 20 వేల లంచం తీసుకొని పట్టాపాస్‌పుస్తకం ఇవ్వట్లేదని రైతు ఆరోపణ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



తనకు పట్టాపాస్ పుస్తకం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మండలంలోని వడ్లం గ్రామానికి చెందిన అంజయ్య అనే రైతు ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ప్రజావాణిలో సోమవారం చోటుచేసుకుంది. దీంతో స్థానికులు హుటాహుటిన స్పందించి ఆస్పత్రికి తరలించారు. ఆర్ఐ పండరి రూ.20 వేల లంచం తీసుకొని సైతం పాస్‌పుస్తక ఇవ్వట్లేదని ఆరోపించాడు.

వివరాలు మెయిన్‌లో..

ఒక్క పనికి.. రెండు బిల్లులు

- బొర్లాం పంచాయతీ నిధులు గోల్‌మాల్?
- అధికారుల చేతివాటం
- మరిన్ని గ్రామాల్లో నిధుల అక్రమాలపై అనుమానాలు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

ఒక వైపు పంచాయతీలకు నిధులు లేక పలు జీపీలు ఇక్కట్లు పడుతుంటే.. మరికొన్ని జీపీల్లో మాత్రం యథేచ్ఛగా చేతివాటం ప్రదర్శిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే చందంగా అందినకాడికి దండుకునే ప్రయత్నాల్లో ఉన్నట్టు భోగట్ట. ప్రజల సొమ్మును కాజేస్తున్నారు. పంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి. గ్రామాల అభివృద్ధి కోసం, అక్రమణల కట్టడి కోసం పని చేయాల్సిన అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు అందినకాడికి దండుకుంటున్నారు. ఇందులో భాగంగా బాన్సువాడ మండల లోని బొర్లం గ్రామ పంచాయతీ నిధులు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు జోరుగా ఉన్నాయి.

గత ఫిబ్రవరి 2వ తేదీ నుంచి గ్రామ సర్పంచ్ పదవి ముగియడంతో గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారులు వచ్చారు. 2022-23కు సంబంధించిన జమ ఖర్చు వివరాలు ఇవ్వాలని జిల్లా అధికారులు ఆదేశించడంతో గత కొన్ని రోజులుగా గ్రామ కార్యదర్శులు 2022-23కు సంబంధించిన వివరాలను ఎంపీడీఓ కార్యాలయానికి సమర్పించారు. చేసిన ఖర్చులను పదేపదే చూపడం, ఒకే ఖర్చుకు రెండుసార్లు బిల్లులు పెట్టడంపై గ్రామస్తులకు అనుమానం వ్యక్తం అయింది. దీనితో బొర్లం గ్రామానికి చెందిన కొందరు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలను సేకరించారు. ఇందులో గ్రామ కార్యదర్శి పాలక వర్గంతో కలసి కుమ్మక్కై, మామూళ్ల మత్తులో జోగుతున్నారని, అక్రమార్కులకు అధికార అండదండలు ఉండటంతో నిధుల దుర్వినియోగం వెలుగులోకి రావటం లేదని అదే గ్రామానికి చెందిన సీనియర్ నేతలే ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా లక్షల నిధులు స్వాహ అవుతున్నాయి.



బోర్లం గ్రామపంచాయతీ కార్యాలయం..



చేసిన ఒక్క పనికే రెండమార్లు బిల్లులు

పంచాయతీ నిధులు గోల్‌మాల్

బాన్సువాడ నియోజకవర్గంలో పలు పంచాయతీల్లో నిధులు గోల్ మాల్ అవుతున్నాయి. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించిన నగదును పంచాయతీకి జమ చేయకపోవడం, చేయని పనులను చేసినట్లు చిత్రీకరించి బిల్లులు పొందడం, కాంట్రాక్టు సిబ్బంది జీతాలు పేరుతో నగదు కాజేయడం, జిల్లా, డివిజన్ అధికారుల ఖర్చుల పేరుతో నకిలీ బిల్లులతో నగదు పొందడం వంటి పలు రూపాల్లో పంచాయతీ సొమ్మును కొందరు దిగమింగుతున్నారు. ఇంకొందరు నకిలీ బిల్లులు సమర్పించి నిధులను కాజేస్తున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పలు గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం వెలుగు చూశాయి. బాన్సువాడ మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి గోల్‌మాల్‌కు గురైన డబ్బులను రికవరీ చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




పెద్దకొడప్‌గల్ పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

ఇన్‌చార్జినే రెగ్యులర్ వైద్యులుగా నియమిస్తాం

- విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి మెమెలు
- నవతెలంగాణ కథనానికి స్పందన
- పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో విద్య

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



ఆస్పత్రిలో ప్రస్తుతం కొనసాగుతున్న ఇన్‌చార్జివైద్యుడినే రెగ్యూలర్ వైద్యులుగా నియమిస్తామని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విద్య తెలిపారు. శనివారం విధులకు హాజరుకాని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. "ఆస్పత్రి ఉంది.. వైద్యులు లేరు" అనే శీర్షికతో నవతెలంగాణ ఆదివారం కథనం ప్రచురితమైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కథనానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పందించి వెంటనే ప్రభుత్వ ఆస్పత్రి నందు పర్మినెంట్ వైద్య అధికారిని నియమించాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య అధికారి ఆదేశం మేరకు పెద్ద కోడప్‌గల్ ఆస్పత్రిని డిప్యూటీ జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ విద్య సోమవారం రోజు ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిబ్బంది ఎవరైతే తక్కువ ఉన్నరో వారిని నియమిస్తామని ఇన్చార్జిగా పనిచేస్తున్న డాక్టర్ ఉమాకాంతును రెగ్యులర్గా ఇదే ఆసుపత్రి నందు కొనసాగిస్తామని వెల్లడించారు. ఆస్పత్రిలో ఎవరైతే శనివారం విధులకు హాజరు కాలేరో వారికి మేమో అందించామని తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న రికార్డులను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పేషంట్లు ఆమె దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొడప్‌గల్ మండల వైద్యాధికారి ఉమాకాంత్, నిజం సాగర్ మండల వైద్యాధికారి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

వీరుల బలిదానాలతో దేశానికి స్వేచ్ఛవాయిువు

- తిరగ ర్యాలీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



జాతీయగీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్‌లు, నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో భారతవని దాస్య సంకెళ్ల తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణాలు అర్పించారని, వారి ఆత్మ బలిధానాల కారణంగా మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకొగాలుగుతున్నాం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆ అమరుల త్యాగాలను స్మరించుకుంటు భారతదేశ ఐక్యతను, జాతీయతను దేశభక్తిని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో సోమవారం తిరంగ ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌక్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతలాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మనుషులు ఎందరో పుడుతుంటారు కానీ చరిత్రలో కొందరే నిలుస్తారు అని అలా చరిత్ర పూటలలో నిలిచినవారిలో భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయ్ లాంటి వీరులను, వీరవనీతలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలపై కపటప్రేమ చూపొద్దు

- పట్టాలు ఇచ్చిన వారికి ఇండ్ల స్థలాలు చూపాలి
- కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడకుంటే గుడిసెలు వేస్తాం
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-వర్ని(చందూర్)

చందూర్ మండల కేంద్రంలో మర్రి బొగడ కాలానిలో ఇండ్లు లేని పేద ప్రజలకు పట్టాలిచ్చి, స్థలం చూపించకుండా పేదలను కన్నీళ్ల పెట్టిస్తున్నారని సీపీఐ(ఎం) కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పేదలపై కపట ప్రేమ చూపుతున్నాయని మండిపడ్డారు. ఇండ్ల స్థలం పట్టాలు పొందిన లబ్దిదారులతో కలసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఇండ్ల పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. పేదలకు పట్టాలు ఇచ్చి 17 ఏండ్ల నుంచి స్థలం చూపించకపోవటంలో అధికారుల నిర్లక్ష్య దొరణి సరికాదని అన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా చందూర్ మండల అధికారుల తీరు ఉందని విమర్శించారు. పేదలకు పట్టాలు ఇచ్చి స్థలం చూపించకపోవటం విడ్డురంగా ఉందన్నారు. మండలం మారినా పేదల బతుకులు మారటం లేదని పట్టాలు ఇచ్చిన స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని పేద ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. పేదల అనుమానం పోవాలంటే అధికారులు పట్టాలు ఉన్న వారికి స్థలం చూపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలతో కలిసి వారి స్థలాల్లో పూరి గుడిసెలు వేసి కలెక్టర్ చోరువ తీసుకొనేలా సీపీఐ(ఎం) అండగా ఉంటదని అన్నారు. ఇక్కడ పోచారం అనుచరుల చలామణి ఎక్కువగా ఉందని పేద ప్రజలు వాపోతుండటం బాధాకరం అని తెలిపారు. ధర్నాలో పార్టీ ఏరియా కార్యదర్శి నన్నెసాబ్, పార్టీ నాయకులు సాయిబాబా, లక్ష్మణ్, సత్యనారాయణ, రాజాయ్య గ్రామస్తులు గంగామణి సాయిలు పద్మ, భాగవ్వ అబ్బులు గంగారాం, లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి వినతి ఇస్తున్న నాయకులు

రైతు రుణం చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని గోవింద్ పెట్ సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్ ఆధ్వర్యంలో రైతులకు రైతు రుణం చెక్కులను సొసైటీ వైస్ చైర్మన్ తూర్పు రాజు, డైరెక్టర్లు డైరెక్టర్ లక్కారం నర్సింలు, తవ్వన్న తదితరులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొత్త రుణం అందుకున్న రైతులు గతంలో తీసుకున్న రైతు రుణమాఫీ రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పినట్లుగా రైతులకు సకాలంలో రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడు అందిస్తున్న రుణం రైతులకు ఎంతో వ్యవసాయానికి అండగా నిలుస్తారని వారు అన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి రైతు సమస్యలపై ఎంతో కృషి చేస్తున్నారని రైతులు గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుకు అండగా నిలిచే పార్టీ అని రైతులు వాఖ్యానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

మాధవనగర్ సాయిబాబా ఆలయంలో
అన్నదానం, ప్రసాదాలకు కొటేషన్‌ల ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



మాధవ నగర్‌లోని సాయిబాబా మందిరంలో అన్నదానం, ప్రసాదాలకు ఈనెల 17న శనివారం యాక్షన్ నిర్వహించనున్నట్టు మందిరం ఈవో శ్రీరామ్ రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహికులు తమ కొటేషన్‌లను పంపాలని సూచించారు. మందిరంలో నైట్ వాచ్మెన్ రోజువారి వేతనానికి రెండు సంవత్సరాల వరకు పనిచేయుటకు కొటేషన్ కోరుతున్నట్టు తెలిపారు. భక్తులు కొట్టిన కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు, లడ్డు పులిహోర తయారీకి లడ్డు పులిహర కవర్స్ సప్లయ్‌కి, అన్నదానం కోసం ప్రతి గురువారం వంట చేయుటకు, అన్నదానమునకు కూరగాయలు సప్లయి చేయుటకు, వంట సామాగ్రిని సప్లయిచేయుటను కొటేషన్స్ స్వీకరించనున్నట్టు తెలిపారు. ఈనెల 17న 11 గంటల వరకు కొటేషన్స్ స్వీకరించనున్నామని, అదే రోజు మధ్యాహ్నా 2 గంటలకు పర్యవేక్షణ అధికారి సమక్షంలో కొటేషన్స్ ఓపెన్ చేస్తారని పేర్కొన్నారు. ఎవరైతే తక్కువగా కొటేషన్ చేస్తారో వారికే టెండరు ఇవ్వనున్నట్టు తెలిపారు.

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



పేకాటరాయుళ్లను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

సిపి కాల్మేశ్వర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ టాస్క్ ఫోర్స్ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సీ ఐ పురుషోత్తం సిబ్బంది సోమవారం పేకాట స్థావరాలపై దాడులు చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ మల్లారం, మేఘన డెంటల్ కాలేజీ పక్కన నలుగురు పేకాట రాయుళు ్, 3 సెల్ ఫోన్లు, నగదు 103810-/ రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు.ఈ దాడులను లక్సనన్న, రాజేశ్వర్ రాములు,అనిల్ కుమార్,నర్సయ్య ,సుధాకర్ ఆజాములు పాల్గొన్నారు.

ఎక్కడిచెత్త అక్కడే

- కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం పక్కనే చెత్తడంపు
- పట్టణంలో లోపించిన పరిశుభ్రత
- ప్రతిరోజూ పర్యటనలున్నా.. చెత్త గుర్తించకపోవడం గమనార్హం

నవతెలంగాణ-కామారెడ్డి



చెత్తలోనే ఆస్పత్రి మందుల వ్యర్థాలు



మున్సిపల్ కార్యాలయం ప్రహరి అనుకొని ఉన్న చెత్త

ప్రభుత్వం ఒక వైపు స్వచ్ఛదనం, పచ్చదనం పేరుతో ప్రత్యేక కార్యాక్రమాలు చేపట్టగా.. తదనంతరం పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తుంది. ఏకంగా మున్సిపల్ కార్యాలయం పక్కనే బహిరంగ ప్రదేశంలో చెత్త దర్శనమివ్వడం అధికారుల, పాలకవర్గం పనితీరుకు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇంట్లో రోజువారి చెత్తతో పాటు పలు ఆస్పత్రులు సైతం తమ వేస్టేజీని మున్సిపల్ కార్యాలయం పక్కన వేస్తుండటం గమనార్హం.

ఒక వైపు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతండగా.. మరో వైపు పలు చోట్ల చెత్త డంపులు దర్శనమిస్తున్నాయి. పలువురి అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతో పారిశుధ్య లక్ష్యాలు చేరడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలో కొన్ని ప్రధాన కూడలిలో ఇండ్లలో చెత్తతో పాటు ఆసుపత్రిలోని వ్యర్థాలు సైతం మున్సిపల్ కార్యాలయం పక్కన దర్శనమిస్తుంది. మున్సిపల్ కార్యాలయం పక్కనే ప్రైవేట్ ఆస్పత్రుల వ్యర్థాలు సైతం వేస్తున్నా మున్సిపల్ అధికారులు మాత్రం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవ ుతున్నాయి.

ఇక మున్సిపల్ కార్యాలయానికి దూరంగా ఉన్న ఇతర కూడలిలో చెత్త వేస్తున్న వారిపై చర్యలు ఎలా తీసుకుంటున్నారని పట్టణ ప్రజల్లో విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ప్రతిరోజు చెత్త సేకరించేం దుకు పట్టణంలో వార్డుకొక వాహనం చొప్పున తిరుగుతూనే ఉన్నాయి. అయినపటికీ కొన్ని ప్రధాన కూడలిలో ఇలాంటి చెత్త వేయడాలు కనిపిస్తూనే ఉన్నాయి. మున్సిపల్ అధికారులు చెత్త వేస్తే జరిమానా వేస్తాం, మీ ఫోటోలు ఫ్లెక్సీలపై వేస్తామని వివిధ కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన మాత్రం మార్పు రావడం లేదు.

ఇండ్లలోని తడి, పొడి చెత్తతో పాటు ప్రైవేట్ ఆస్పత్రుల వ్యర్థాలను సైతం బయట వేయడంతో దోమల వృద్ధి చెంది విష జరాలకు కారణమవుతున్నాయి. ప్రతిరోజు మున్సిపల్ చైర్‌పర్సన్ ఏదో ఒక కాలనీని సందర్శిస్తూనే ఉన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంపై చర్యలు మాత్రం తీసుకోవడంలో విఫలమవుతు న్నారని పలువురు పేర్కొంటున్నారు.

ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

- నిజామాబాద్‌లో 154, కామారెడ్డిలో 170 వినతులు
- వెనువెంటనే పరిష్కరించాలి : కలెక్టర్‌ల ఆదేశం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి



నిజామాబాద్, కామారెడ్డి కలెక్టరేట్‌లలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్‌లు, అధికారులు

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్ర మంలో భాగంగా గత సోమవారం ప్రజావాణి వాయిదా వేసి తాజాగా సోమవారం చేపట్టడంతో పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. నిజామాబాద్‌లో మొత్తం 154 ఫిర్యాదులు రాగా, కామారెడ్డిలో ఏకంగా 170 వినతులు వచ్చాయి. కాగా అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్‌లు అధికారులను ఆదేశించారు.

నిజామాబాద్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 154 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువు లోగా పరిష్కారించాలి

కామారెడ్డి : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. దరఖాస్తులను పెండింగ్లో ఉంచవద్దని వివిధ శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో పెండింగ్ ఫిర్యాదులను పూర్తి చేయాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 170 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 86 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిష్కరించడంపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో డిఆర్డిఓ సురేందర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, సిపిఓ రాజారాం, డిపిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ లాలన వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు గడ్డం రాజారెడ్డి (పైపుల రాజారెడ్డి) ఇటీవలే మరణించారు. వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి ఎందరికో నీడనిచ్చిన మహనీయులని అన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హంధన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్, మాజీ నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యల్లా సాయిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య, కాంగ్రెస్ నాయకులు ఇస్సాపల్లి జీవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నాభాయ్, కౌన్సిలర్‌లు, మాజీ ఎంపిటిసి గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 14న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి పి మధుసూదన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు అన్నపూర్ణ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, పసిఫిక్ కన్సల్టింగ్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఫీల్డ్ క్రెడిట్ ఆఫీసర్ (ఎఫ్‌సిఓ), (డిఓ) డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ (ఎస్‌బిఎం), సర్ఫేస్ మౌంట్ టెక్నాలజీ, ఫైనల్ అసెంబ్లీ ఉద్యోగాలు కలవు. అర్హతలు ఇంటర్మీడియేట్, బిఈ, బిటెక్, డిప్లోమా, ఐటిఐ ఇన్ ఈఈఈ అండ్ ఈసిఈ, డిగ్రీ, పాసైనా మగవారు, ఆడవారు అర్హులని పేర్కొన్నారు. నిజమమాబాద్, హైదరాబాద్, తెలంగాణ లోని అన్ని ప్రాంతాల్లో ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం, శివాజీ నగర్, నిజామాబాదు నందు ఉద్యోగ మేళ ఉదయం 10.30 గం'ల నుండి మధ్యాహ్నం లోపు పాల్గొనాలని తెలిపారు. ఇతర వివరాలకు, 9581768413, 9948748428, 6305743423, 9959456793 ఫోన్ ద్వారా సంప్రదించాలని, అభ్యర్థులు తమ బయో డేటా, ఆధార్‌కార్డు, పదవ తరగతి మెమో, ఫోటో తీసుకురావాలని పేర్కొన్నారు.

హెల్త్ క్యాంప్ ఏర్పాటు


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆంధ్ర నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఎన్టీఆర్ కాలనీలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ సోమవారం హెల్త్ క్యాం పు నిర్వహించారు. హెల్త్ క్యాంప్ లో 26 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులు ఉన్న వారికి మందులు, ఇంజక్షన్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో: డాక్టర్. శ్రీవాణి, కమ్యూనిటీ, హెల్త్ ఆఫీసర్, దేవానంద్, నర్స్, పద్మావతి, హెల్త్ సూపర్వైజర్, సురేందర్, ఏఎన్ఎం, వినోద, గ్రామపంచాయతీ సెక్రెటరీ, వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల వితరణ


విద్యార్థులకు టై, బెల్టు అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూర్‌లో విద్యార్థులకు ఉచితంగా టై-బెల్ట్ వితరణ కార్యక్రమం సోమవారం నిర్వహించినారు. టై-బెల్ట్‌లను గ్రామ మాజీ సర్పంచ్ కళ్లెం మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్, ఉపసర్పంచ్ దుమ్మాజీ శ్రీనివాస్, సీడ్స్ మోహన్, కబడ్డీ మాజీ క్రీడాకారుడు ముత్యం సహకారంతో (260)మందికి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత


చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని నారాయణపేట గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి సోమవారం అందజేశారు. నారాయణపేట గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారుల కు గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెక్కులను అందజేశారు.

బాధితులను పరామర్శించిన వినయ్‌రెడ్డి


బాధితులను పరామర్శిస్తున్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో సాదారం రాజు తండ్రి సాదారం లింగన్న ఇటీవల గుండెపోటుతో మరణించారు. సోమవారం మృతుని కుటుంబ సభ్యులను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య శిబిరం


వృద్ధులకు చికిత్స చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నిజామాబాద్ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని దుబ్బ ప్రాంతంలోని విద్యానగర్ కాలనీలో వృద్ధాప్య వైద్య శిబిరం కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శిబిరాన్ని ప్రజలందరూ ఉపయోగించుకున్నారని అన్నారు. ఆయుర్వేద మందులవల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని, అన్ని రకాల వ్యాధులకు మందులు అందజేస్తారని తెలిపారు. జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ.. ప్రాచీన కాలం నాటి భారతీయ వైద్యంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించాలని దీర్ఘకాలిక వ్యాధులకు అన్ని రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు. సుమారు 120 మంది వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపిఎమ్ ప్రేమలత, ఆయుష్ ఫార్మసిస్టులు వందనారెడ్డి, పురుషోత్తం, వరలక్ష్మి, నీరజ, పారామెడికల్ సిబ్బంది రమేష్, బిక్షపతి, మనీష్, స్థానికులు శ్రీధర్, రాజేశ్వర్, శ్యామ్‌రావు, శివ, గోపి, తదితరులు పాల్గొన్నారు.




కమ్మర్‌పల్లి: మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులర్పిస్తున్న ఉద్యోగులు | ఏర్గట్లలో... | భీంగల్‌లో...

సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలి

- జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగామణి
- మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరణ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగామణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో మరణించిన తోటి సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగామణి మాట్లాడుతూ సమగ్ర శిక్షలో 17 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనంతో వెట్టి చాకిరీ చేస్తూ ఉన్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదన్నారు. అతి తక్కువ వేతనాలు పొందుతూ కుటుంబ పోషణ భారమై పని తీవ్రత వల్ల ఒత్తిడికి గురై గుండెపోటుతో, రోడ్డు ప్రమాదాలతో, ఆత్మహత్యలతో సగటున ప్రతి నెలకు ఇద్దరు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా వందలాదిమంది మరణించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరణ చేయాలని, అప్పటివరకు బేసిక్ పే(మినిమం టైం స్కేల్) అమలు చేయాలని, ఆరోగ్య బీమా రూ.5లక్షలు, జీవిత బీమా రూ.10 లక్షలు ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. లేకుంటే దశలవారీగా నిరసనలు తెలియజేసి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామనిస్పష్టం చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ప్రవీణ్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది, మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : సమగ్ర శిక్ష ఉద్యోగంలో భాగంగా వివిధ కారణాలంతో మరణించిన ఉద్యోగులకు ఏర్గట్ల, మోర్తాడ్ మండలాలకు చెందిన తోటి ఉద్యోగులు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చనిపోయిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, వారి కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని అన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు టైం స్కేల్ ప్రకటిస్తామని చెప్పి ప్రస్తుత ప్రభుత్వం అమలుచేయడం లేదని తెలిపారు. సమస్యలను పరిష్కరించకుంటే దశలవారీగా నిరసన తెలియజేస్తూ సమ్మెకు పిలుపునిస్తామని అన్నారు.కార్యక్రమంలో నవీన్,సాయిరాం, శ్రావణ్, పరిమళ, ప్రేమ, స్వరూప, వినీత, సురేష్, రాము, మధుశేఖర్, గంగాప్రసాద్, పండరి, మహేందర్, సునీల్ పాల్గొన్నారు.

భీంగల్ : పట్టణ కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయంలో సమగ్ర శిక్ష మండల కమిటీ ఆధ్వర్యంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు అర్పించడం అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దప్పు దిలీప్ మాట్లాడుతూ.. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు దప్పు దిలీప్.జిల్లా జేఏసీ ప్రధాన సలహాదారులు నరేందర్.మండల అధ్యక్షులు నరేష్ ప్రధాన కార్యదర్శి రవిబాబు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ఎడ్ల బాలరాజు, ఐఈఆర్ టి కిషన్, జలందర్ పాల్గొన్నారు.

మోపాల్‌ను ఉత్తమ మండలంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో గల బీరప్ప ఆలయాన్ని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సోమవారం సందర్శించి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ కురుమ కులస్తులు చాలా గొప్ప వారిని వారు స్వశక్తితో పైకి వస్తారని, కష్టాన్ని నమ్ముకునేవారని అన్నారు. మోపాల్ గ్రామంతో నాకు 30 సంవత్సరాల అనుబంధం ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఇక్కడ ఎక్కువ మీటింగ్ పెట్టే వాళ్ళమని, ఈ ఊరిలో చాలామంది నాయకులతో తనకు చాలా మంచి అనుబంధాలు ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామం మంచికి శుభశకునమని, అలాగే ఇప్పటివరకు ఈ మండలానికి 28 కోట్లు మంజూరు చేశానని అన్నారు. అతి త్వరలో మండలాన్ని రూరల్ నియోజకవర్గంలో ఉత్తమ మండలంగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. అలాగే కురుమకులస్తులు మూడెకరాల భూమి గురించి ఆయన దృష్టికి తీసుకురాగా దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా అధికారులతో చర్చిస్తానని అన్నారు. గుడికోసం ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రైతన్నలు ఎలాంటి దిగులు చెందవద్దని కచ్చితంగా అర్హులైన వారందరికీ రుణమాఫీ జరుగుతుందని నాది భరోసా అని ఆయన తెలిపారు. ఇంతకు ముందున్న ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడమే చేసిందని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ కురుమ సోదరులకు బీరప్ప గుడికి భూమి కేటాయించాలని, గుడి అభివృద్ధికి నిధులు కూడా కేటాయించాలని ఆయన కోరారు. అలాగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని పాత డిజైన్ ప్రకారమే నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పాత డిజైన్ ప్రకారమే ఇక్కడ ప్రాజెక్టు పనులు జరుగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, శేఖర్ గౌడ్, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, కుర్మ సంఘం గ్రామ అధ్యక్షులు దండు నరసయ్య, ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ ధ్యాప రవికుమార్, ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, కార్యవర్గ సభ్యులు కెంపు భూమయ్య, గోవర్ధన్, బండమీది నరసయ్య, కౌలాస్ గోవర్ధన్, తిరుపతి తదితర కురుమ సంఘ పెద్దలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలోని గొలుసు చోరీ

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వృద్ధురాలి మెడలోంచి గుర్తు తెలయని మహిళ గొలుసు చోరీ చేసినట్టు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ మహేష్ తెలిపారు. రూరల్ ఎస్హెచ్ఓ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నగర శివారులోని విద్యుత్ నగర్‌లో ఓ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు దోచుకెళ్లిన ఘటన కలకలం రేపింది. ఆదివారం రాత్రి వృద్ధురాలు సరోజ దేవి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని మహిళ వచ్చి మాటలు కలిపింది. అనంతరం బంగారు గొలుసు దోచు కెళ్లింది. ఈ ఘటనపై బాధితురాలు తన కు టుంబ సభ్యు లకు సమాచారం ఇచ్చింది. తులం వరకు బంగారం ఎతు కెళ్లినట్లు సమాచారం. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

చైర్మన్లకుం సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

ఉమ్మడి జిల్లా ఐడిసిఎంఎస్ చైర్మన్ బదావత్ తారాచంద్‌నాయక్, డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డిని సోమవారం వారి ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. డిఎఫ్‌సిఎస్ ఎక్స్ డైరెక్టర్ బట్టు నరేందర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్, మీసాల రవి, న్యాస రాజేశ్వర్, దుబ్బాక రవి కుమార్ న్యాయవాది, టప్ప గంగాధర్ డైరెక్టర్, అల్లుళ్ల బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, వీధి లైట్ల మరమ్మతులు చేపట్టాలి



నవతెలంగాణ-కంఠేశ్వర్

స్థానిక సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. ముఖ్యంగా నాగారంలో స్మశాన వాటిక రోడ్ల మరమ్మత్తులు, వీధిలైట్ల సమస్యలు ఉన్నాయి. గతంలో చాలా సార్లు మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. స్మశాన వాటికకు నిధులు కేటాయించామని పనులు ప్రారంభిస్తారని గతంలో చెప్పడం జరిగిందని ఇప్పటివరకు కూడా ఎలాంటి పనులు ప్రారంభించలేరని తెలిపారు. అలాగే వర్షాకాలంలో ఎవరైనా చనిపోతే దహనం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అక్కడ ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ, రేకుల షెడ్డు, నీటి సౌకర్యం ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనితెలిపారు. వీధిలైట్లు కూడా లేకపోవడం వల్ల బస్తివాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. లేదంటే స్థానిక సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర నాయకురాలు రేఖ, స్థానికులు సత్యశీల, జ్యోతిబాయ్, రేఖభాయ్, ఫిరంగి భాయ్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్


మాట్లాడుతున్న అధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మనాయక్ తెలిపారు. సోమవారం నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో రోజురోజుకూ యువతకు ప్రమాదకరంగా మారుతున్న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఆవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బిఎస్ మీనా మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆకాశవాణి ట్రాన్సమిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రసిద్, సీబీసీ ఎంటిఎస్ పోచయ్య, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేత


విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని చింతలూరు గ్రామ పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన కనిష్క కూల్ డ్రింక్స్, జనరల్ స్టోర్ వారు విద్యార్థులందరికీ క్రీడా దుస్తులను సోమవారం అందజేశారు. ఆగస్టు15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడా దుస్తులు అందిస్తే విద్యార్థులు ఇంకా క్రీడల్లో ముందుకు రాణిస్తారని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీనివాస్, కొలి ప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, కొల్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లక్ష్మి, విడిసి ప్రెసిడెంట్, విడిసి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తొర్లికొండ పాఠశాలలో..

మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ తొర్లికొండ పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, తొర్లికొండ గ్రామస్తులు, బీజేవైఎం జక్రాన్‌పల్లి అధ్యక్షులు బొజ్జ సంజీవ్‌గౌడ్, పాఠశాలకు 8వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులు, సాఫ్ట్ బాల్ మెటీరియల్ అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి బొజ్జ సంజీవ్ గౌడ్ ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు.

చింతలూరులో..

మండలంలోని చింతలూరు ప్రాథమిక పాఠశాల 30 మంది విద్యార్థులకు 15వేల విలువ గల డ్రెస్సులను ప్రధానోపాధ్యాయులు రఘు పాఠశాలకు అందజేసినట్టు కొలి ప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ తెలిపారు. ఈ డ్రెస్సులను ఎం ఈవో శ్రీనివాస్, కొలి ప్యాక్ సింగిల్ విండ చైర్మన్ నాగుల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విడి సి సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

కామారెడ్డి

మంగళవారం | ఆగస్టు 13, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకాలు చేపట్టాలి

- మహేష్ ఆగ్రో ఫర్టిలైజర్స్ షాప్ యజమానికి ఏవో సూచన

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గల మహేష్ ఆగ్రో ఫర్టిలైజర్ షాపును మండల వ్యవసాయ అధికారి రాజు సోమవారం తనిఖీ చేపట్టారు. అమ్మకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో ఫర్టిలైజర్ షాపు యజమానికి సూచిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫర్టిలైజర్ మందులు అమ్మకాలు జరగాలని రైతులకు ఎలాంటి మోసాలు జరగకుండా చూడాలని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులు గాని కొనుగోలు చేసిన వాటి వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.



రికార్డును పరిశీలిస్తున్న ఏవో

హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ

నవతెలంగాణ-సదాశివనగర్

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మరావుపేటలో విద్యార్థుల చేత సోమవారం హర్‌గర్ తిరంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి జోసఫ్, మండల నోడల్ అధికారి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశం పట్ల జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని కలిగి ఉండి దేశ సేవలో ముందుండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరి భారతదేశం పేరును ప్రపంచ నలుమూలలకు చాటి దేశభక్తి చాటాలని తెలిపారు. కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ఇంచార్జి కృష్ణాకర్‌రావు, ఉపాధ్యాయులు జీవలత, నరేందర్, దయానంద్, జైపాల్‌రెడ్డి, స్వామి, రాజు, శ్రీనివాస్, చిన్నయ్య, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



విధి నిర్వహణలో మృతి చెందిన

సమగ్రశిక్ష ఉద్యోగులకు నివాళి

నవతెలంగాణ-విలేకరుల బృందం

తెలంగాణ సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో మృతి చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు పలు మండల కేంద్రాల్లో తోటి ఉద్యోగులు సోమవారం నివాళు లర్పించారు.

బోధన్ : బోధన్ మండల విద్యా వనరుల కేంద్రంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ నాయకులు విజయ్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో గత కొన్ని రోజుల క్రితం పనిచేస్తూ మరణించిన ఉద్యోగులకు వివిధ కారణాలచే ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు నివాళులు అర్పించినట్లు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు పని భారం పెరగడం, పెరిగిన నిత్యావసర ధరలకు కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ నిస్పృహలకు లోనై గుండెపోటుతో సగటున ప్రతి నెలకు ఇద్దరు చొప్పున కొన్ని వందల మంది మరణించారని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి, తక్షణమే బేసిక్ పే అమలు చేయాలని, ఆరోగ్య బీమా ఐదు లక్షలు, జీవిత బీమా 10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి పదిలక్షల ప్రయోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో పై సమస్యలు పరిష్కరించని యెడల దశలవారీగా నిరసనలు తెలియజేసి సమ్మెకు పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబు, మానస, యూసూఫ్ ఆలీ, నగేష్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : మండల విద్యావనరుల కేంద్రంలో అమరులైన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమరులైన సమగ్ర శిక్ష ఉద్యోగులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులను తొలగించిన వారికి వెంటనే రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ ప్రకటించాలన్నారు. సమగ్ర శిక్షలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులందరినీ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీమేరకు వెంటనే క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం కామారెడ్డి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిరంజీవి, వెంకటేష్, రాములు, మాధవి, కవిత, కాళిదాసు, శంకర్, వెంకటయ్య, శైలజ, సారిక, భక్తమల తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్: సమగ్ర శిక్షలో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతిచెందిన ఉద్యోగులకు తోటి ఉద్యోగులు సమగ్ర శిక్షా లింగంపేట్ మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, వెంటనే మరణించిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుంటే దశల వారీగా నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లింగంపేట్ మండల సమగ్ర శిక్ష జేఏసీ సభ్యులు, కంప్యూటర్ ఆపరేటర్‌ల సంఘం జిల్లా కోశాధికారి రాజు, సిఆర్పి గంగాధర్, విజయ్, ఎంఐఎస్ స్వప్న, శ్యామల, పిటిఐ సంజీవులు, మెసెంజర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

వర్ని(చందూర్) : ప్రభుత్వ పాఠశాలలలో ఏండ్ల నుంచి సమగ్ర శిక్షణ ఉద్యోగులుగా పని చేస్తున్న తమను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సరికాదని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అమరులైన సమగ్ర ఉద్యోగులకు నివాళిగా నల్లబ్యాడ్జీలు ధరించి వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఆర్‌పి సాయిలు మాట్లాడుతూ.. సమగ్ర శిక్షణ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైమ్ పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన సమగ్ర శిక్షణ ఉద్యోగుల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని యెడల దశలవారీగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షణ కుటుంబ సభ్యులు ఉన్నారు.



లింగంపేట్: నివాళులర్పిస్తున్న పలువురు



వర్నిలో...

బేడా బుడగ జంగం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన బేడా బుడగ జంగం జిల్లా నూతన కార్యవర్గం

నవతెలంగాణ-గాంధారి

బేడ బుడగ జంగం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన యువజన సంఘం కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సదుల దస్తగిరి, ప్రధాన కార్యదర్శిగా కళ్లెం స్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పాపనాగమ్మ పండగ



బోనాలతో వస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

శ్రావణ మాసం సందర్భంగా సోమవారం బోధన్ పట్టణంలో గంగపుత్ర సంఘం సభ్యులు ఘనంగా పాప నాగమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో వెళ్లి తెప్పోత్సవం నిర్వహించారు. ఆయకట్టు రైతులు 'నల్లగల్లు మైసమ్మకు' ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో "మత్స్య పారిశ్రామిక సహకార సంఘం" అధ్యక్షులు కోట ఆబయ్య, కార్యదర్శి మాగిరి గంగాధర్, స్థానిక గంగపుత్ర పెద్దలు వంటి జడ భూమయ్య, సుల్తాన్ సాయిలు, దాల్ మాల్క శంకర్, తోటి డైరెక్టర్లు, మెంబర్లు మహిళలు పాల్గొన్నారు.

సోమలింగాల గుడి వద్ద అన్నదానం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రం పరిధిలోని సోమలింగాల గుట్ట ఆలయం వద్ద సోమవారం భక్తులు స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మందుబాబులకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత వారం రోజుల నుంచి నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్)లో పట్టుబడిన మందుబాబులకు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించినట్టు పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని అన్నారు. మోటార్ సైకిల్‌పై వెళ్లే వ్యక్తులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా వాహనాలను ఉంచుకొని, రోడ్డుమీద వెళ్ళేటప్పుడు చూసుకొని వాహనాలను నడపాలన్నారు. కొంతమంది వారి వాహనాలకు మోటార్ వాహనాల చట్టంలో రూపొందించబడిన నియమ నిబంధనలను పక్కకు పెట్టి, వారి స్వతహాగా ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్లను, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారని తెలిపారు. అలాంటి వారిపైన స్పెషల్ డ్రైవ్ చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఖాజాపూర్ అశోక్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సోమవారం విన్నవించారు. అలాగే సాలూర మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సాలూర కాంగ్రెస్ పార్టీ నాయకులు సొక్కం రవి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సాలూర మండల అభివృద్ధికి కావలసిన నిధులు విడుదల చేస్తానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ఖాజాపూర్ గ్రామస్థులు ఎమ్మెల్యేలకు ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఛిద్రపు రాములు, లస్మన్న తదితరులున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులు వీఐపీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూర్చోవడానికి కావలసిన ఫర్నీచర్ సమకూర్చాలన్నారు. సౌండ్ సిస్టం, షామియానాలు, తాగునీరు, పరేడ్ గ్రౌండ్ ముస్తాబు, శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలీస్, అగ్నిమాపక, అటవీ, జిల్లా వైద్య, ఆరోగ్య, వ్యవసాయం, రోడ్డు రవాణా శాఖలో ఆధ్వర్యంలో శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఉద్యానవన, మిషన్ భగీరథ, మున్సిపల్, గ్రామపంచాయతీ, వ్యవసాయం, విద్య, అటవీశాఖ, మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఉపాధి హామీ, ఇందిరా క్రాంతి పథకం శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఓ రాజారాం, డిఆర్డిఓ సురేందర్, జెడ్పి సీఈవో చందర్‌నాయక్, డిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను బకాయిలు విడుదల చేయాలి

- భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విట్టల్
- భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ తరలిన విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్‌కు వందలాది విద్యార్థులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన 8వేల కోట్ల రూపాయల ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యను పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వందలాది మంది విద్యార్థులు తరలివెళ్లి ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో లక్షలాదిమంది విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడం వలన చాలామంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని వివరించారు. ఉన్నత విద్య కోర్సులకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలలో అడ్మిషన్లు కోల్పోతున్నారన్నారు. కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల సర్టిఫికెట్లను ఇస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉండటం వలన చిన్నచిన్న కళాశాలలు పూర్తిగా మూసివేసే వరకు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విద్యాసంస్థల యజమాన్యాలు సెటిల్ చేసుకోవాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబ ర్స్మెంట్ వెంటనే విడుదల చేయాల న్నారు. అలాగే విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా ఇంచార్జ్ బుల్లెట్ చక్రవర్తి, భారతీయ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గడ్డం రవి, బీవీఎం టౌన్ అధ్యక్షులు శివ, జిల్లా నాయకులు అజయ్, శివరాం, శ్రవణ్, అజయ్, అభిలాష్, శ్రీయేష్, సాయిచరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొని నినాదాలు చేస్తున్న నాయకులు

షెడ్యూల్ కులాల అభివృద్ధే

సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-పిట్లం

షెడ్యూల్ కులాల అభివృద్ధే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దళిత రైతులకు బోర్‌మోటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత కుటుంబాల రైతుల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ తరహాలో మండలంలోని 30 మంది దళిత రైతు కుటుంబాలకు కలిగిన 30 ఎకరాల అసైన్మెంట్ భూమి అభివృద్ధికి గాను ఎస్సీ కార్పొరేషన్ 13 లక్షల నిధుల నుంచి ఉమ్మడిగా రైతులకు గాను 6 మోటార్ పంపులను అందజేసినట్టు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్, మెటీరియల్‌కు గాను 18 లక్షల వ్యయం వెచ్చించనున్నట్టు అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దళిత, గిరిజన, వెనుకబడిన కులాల వారి అభ్యున్నతే ధ్యేయంగా భూపంపిణీ, విద్యుత్, సాగు నిమిత్తం పెట్టుబడి అందజేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం దళితుల అభివృద్ధికి గాను ఎంతో దోహదపడుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



బోర్‌మోటర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఖరీఫ్ పంటలకు నిరంధిస్తాం

- ఆగస్టు 15న పోచారం నీటి విడుదల
- ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఖరీఫ్ పంటలకు నీరందిస్తామని ఇరిగేషన్ డిఈఈ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మండలాలకు సంబంధించిన రైతులతో మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటలకు నీరు అందిస్తామని ఆయన తెలిపారు. ప్రస్తుతం పోచారం ప్రాజెక్టులో 16 అడుగుల నీరు నిల్వ ఉందని ఆయన పేర్కొన్నారు. 15 రోజులపాటు నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు డీఈఈ తెలిపారు. పది రోజులపాటు నీటిని నిలుపుదల చేస్తామని ఆయన అన్నారు. తిరిగి మళ్లీ 15 రోజుల పాటు నీటి విడుదల కొనసాగిస్తామని వివరించారు. ఆగస్టు 15న నీటిని విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు మండలాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఈ వెంకటేశ్వర్లు

గడ్డి మందు పిచికారీ




గడ్డి మందును పిచికారీ చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా సోమవారం గడ్డి మందు పిచికారీ చేయించినట్టు పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ తెలిపారు. మురికి కాల్వలకు ఇరువైపులా గడ్డి పేరుకుపోవడంతో దోమల వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రంథాలయం మత్తడి కిందిపల్లిలోని రహదారికి ఇరువైపులా ప్రజలు సంచరించే ప్రాంతాల్లో మందును పిచికారీ చేయించినట్టు తెలిపారు. ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం లోపించకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్య పరీక్ష నిర్వహించారు. 60 మంది గర్భిణులను పరీక్షించి వారి రక్త నమూనాలు టీ హబ్‌కు పంపించినట్లు వైద్యాధికారి యేమిమా తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలు పోషకాహార విలువలపై, గర్భధారణ సమస్యలు, సామాన్య సమస్యలకు పరిష్కారాలను గురించి తెలియజేశారు. రక్తహీనత ఉన్న మహిళలకు ప్రత్యేక శ్రద్ధ వహించి ఐరన్ శుక్రోజ్ ఇంజక్షన్లను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రాణి, హెల్త్ సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ అమిత, పూజ, ప్రశాంత్, సిస్టర్స్ మాధవి, యాదమ్మ, స్టాఫ్‌నర్స్ చైతన్య, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల్లో అధికారంలోకి తెస్తాం'

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఒంటరి శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గ్రామ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తానని ఆయన అన్నారు. ఉపాధ్యక్షులుగా గొల్ల హన్మాండ్లు, కార్యదర్శిగా ఎడ్ల బాలరాజ్, క్యాషియర్‌గా గడ్డల విటల్‌ను నియమించారు. కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు చాకలి ఎల్లయ్య, కుమ్మరి తుకారం, నాగంపల్లి కృష్ణ, బుడిమే సతీష్, వడ్ల భాస్కర్, కోటగిరి విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అప్పగించిన రూరల్ పోలీసులు



నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సోమవారం రూరల్ పోలీసులు అందజేశారు. నిజామాబాద్ రూరల్ పీ ఎస్ పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న వారు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశారు. నిజామాబాద్ రూరల్ పిఎస్ సిబ్బంది పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేశారు.రికవరీ చేసిన 8 ఫోన్లను సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ బాధితులకు అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవావాలని సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు.

ఉద్యోగం సాధించిన విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మిర్దపల్లి గ్రామానికి చెందిన మోత్యారి నరేష్ గౌడ్ కూతురు సింధు పంచాయత్ రాజ్‌లో ఏఈఈగా ఎంపిక కాగా పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పలువురు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరై ప్రభుత్వ ఉద్యోగం పంచాయత్ రాజ్‌లో సాధించడం అభినంధనియ మనీ అన్నారు. కార్యక్రమంలో ఆలూరు పిఎసిఎస్ చైర్మెన్ తంబూరి శ్రీనివాస్, మండల ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షులు కేసి ముతేన్న, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగొట గంగాధర్, బీజేపీ నాయకులు సుంకం భూషణ్ కర్ణం జగన్ పుప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు ఉద్యమిస్తాం ఏఐఎస్ఎఫ్



ఏఐఎస్ఎఫ్ జెండా ఎగురవేస్తున్న రఘురాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యమిస్తామని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేసిన రఘురాం మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి బ్రిటిష్ వారిని తరిమిన చారిత్రక నేపథ్యం ఉన్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936, ఆగస్టు 12న ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలుగా విద్యారంగం ని నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెంచిన పీజీ, పీహెచ్డీ ఫీజులు తగ్గించాలని కోరారు. పూర్తి స్థాయి వీసీలను నియమించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, జిల్లా నాయకులు శివాజీ, సుమన్, టోకు, సాయి, విఠల్, ప్రేమ్, రమేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల సమస్యలు పరిష్కరించాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి కి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్‌యు) ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్య గణేష్, కళాశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేష్, సలీం మాట్లాడుతూ, కళాశాలలోకి ఆకతాయిలు, గంజాయి సంబంధించిన వ్యక్తులు వస్తున్నారన్నారు. అటువంటి వారు రాకుండా చర్యలు తీసుకోవాలని, కళాశాల చుట్టూరా సీసీ కెమెరాలు అమార్చాలని కోరారు. కళాశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించాలని తెలిపారు. విద్యార్థులకు ఇంగ్లీషు, కంప్యూటర్ సంబంధించిన స్కిల్స్ పెరగడానికి కళాశాలలో నాలెడ్జ్ సెంటర్‌ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ తెలిపిన విధంగా విద్యార్థులను ఎటువంటి స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను అడగవద్దని సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కళాశాల పిడిఎస్‌యూ కమిటీ సహాయ కార్యదర్శి నసీర్, నాయకులు అనిల్, మంగ, గోపాల్, చందన, వివేక్, లిఖిత, షన్ను, వర్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ జ్వరాలపైన అవగాహన



వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని తిరుమన్ పల్లి గ్రామంలోని, హెల్త్ సెంటర్‌లో సోమవారం సీజనల్ జ్వరాలపైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముదక్ పల్లి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్ తిర్మన్‌పల్లిలో వైద్యశిబబిరం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పుడున్న వాతావరణంవల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జ్వరాలు కేసులు నమోదవుతున్నాయని అన్నారు. దగ్గు, జలుబు, ఫ్లూ కూడా ఉంటున్నాయని తెలిపారు. ఒకసారి లక్షణాలు గమనించినట్లయితే రోగుల్లో ఎక్కువగా తీవ్రమైన చలి జ్వరం, అడుగు తీసి అడుగు వేయనంత కీళ్ల, ఒళ్ళు నొప్పులు లక్షణాలు కన్పిస్తాయన్నారు. వీటిని నివారించాలంటే లోతట్టు ప్రాంతాల్లో, గుంతల్లో వర్షం నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి లేకపోతే దోమలు పెరుగుతాయని తెలిపారు. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను సరిగ్గా పారేటట్లు, ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. రోగులకు అనుమానంగా ఉంటే ఆర్‌డిటి టెస్ట్, ఎన్‌సిడి స్క్రీనింగ్, బీసీజీ సర్వే చేయించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. రోగ నిర్ధారణ జరిగితే చికిత్స తీసుకోవాలని తెలిపారు. జాగ్రత్తలు తీసుకుంటే జాగ్రత్తగా ఉంటే భయపడాల్సిందేమీ లేదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి అఖిల్ ఆలీ, ఎస్.ప్రకాశిని, ఎం.శివలీల, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడం మా వంతు..
చదువు చెప్పడం గురువుల వంతు

- నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఆరేండ్లలో రూ.50 కోట్లు ఖర్చు
- మాజీ స్పీకర్ ,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించడానికి గత ఆరు ఏళ్ళలో రూ.50 కోట్లతో 350 నూతన భవనాలు, అదనపు తరగతి గదులు మంజూరు చేశామని, అభివృద్ధి చేయడం ఎమ్మెల్యే ల వంతు విద్యార్థులకు చదువు చెప్పడం ఉపాధ్యాయులవంతు అఅని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలసి ప్రారంభించారు. గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలలో రూ. 57 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, రూ. 9 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం ప్రారంభించి, గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..

ఆగ్రో చైర్మన్: కాసుల

ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన అభ్యర్థులందరికీ పెన్షన్ రేషన్ కార్డు ఐదు లక్షల ఇల్లు నిర్మాణం మంజూరు చేయనున్నట్టు తెలిపారు.

అలాగే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి కి కావలసిన వసతులు సమకూర్చడం ఎమ్మెల్యే వంతు విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించడం ఉపాధ్యాయుల వంతు అని ఆయన సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ ఉందని గ్రామంలో ఉన్న నాయకులు విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఎవరైతే విద్యార్థుల సంఖ్య పెంచుతారో వారికి పాఠశాలలో ఘనంగా సన్మానించనున్నట్టు తెలిపారు. 1998లో ఎస్ఆర్ఎన్‌కె డిగ్రీ కళాశాలలో చదివిన 28 వేల విద్యార్థులకు గాను 20వేల మంది విద్యార్థులకు ఇప్పటికే ఉద్యోగులు వచ్చాయని ఆయన అన్నారు. విద్యార్థులకు ఈ కళాశాల ఓ కల్పవృక్షమని అని అన్నారు.

డబుల్ బెడ్ రూం నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు త్వరలోనే అందుతాయని, నిజాంసాగర్ ప్రాజెక్టులో 4 టీఎంసీల నీళ్ళు మాత్రమే ఉన్నాయి. అయినా ఎన్ని ప్రయత్నాలు చేసైనా వానాకాలం పంటలకు నీళ్ల ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లత ఎంపీడీవో, కళావతి ఎంఈఓ నాగేశ్వరరావు ఎంపిపి రఘు మాజీ ఎంపీటీసీ సందీప్ అంజిరెడ్డి పార్టీ అధ్యక్షుడు శంకర్ కృష్ణారెడ్డి కిష్టాపూర్ గ్రామ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినిపై అఘాయిత్యం, హత్యను నిరసిస్తూ
నిజామాబాద్ వైద్య కళాశాల విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ కంఠేశ్వర్

ఆర్జికార్ కళాశాల వైద్య విద్యార్థిని పై అఘాయిత్యం, హత్యను నిరసిస్తూ నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు నిరసన ర్యాలీని నిర్వహించారు. సోమవారం సాయంత్రం మెడికల్ కళాశాల నుంచి గాంధీ చౌక్ వరకు అక్కడి నుంచి ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జనరల్ ఆసుపత్రి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. నో సేఫ్టీ నో డ్యూటీ అంటూ నినాదాలు చేశారు. వైద్యులపై జరుగుతున్న దాడులను, అఘాయిత్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ లోని ఆర్జికార్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యనభ్యసిస్తున్న యువతిపై జరిగిన అఘాయిత్యం, హత్య వైద్యవిద్య చరిత్రలో మాయని మచ్చల మిగిలిందని అన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైద్యుల రక్షణకు కఠిన చట్టాలను తేవాలని జూనియర్ డాక్టర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వైద్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే

- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అంచున ప్రయాణం



రోడ్డుపక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

నవతెలంగాణనసురుల్లాబాద్

బీర్కూర్ మండలం దామరంచ కు వెళ్లే ప్రధాన రహదారి అతి సమీపం లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తో ప్రమాదం పొంచి ఉంది. బాన్సువాడ బీర్కూర్ వెళ్లే దారి నుండి దామరంచకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాద భరితంగా మారింది. అక్కడే కల్లు దుకాణం ఉండడంతో నిత్యం వందలాదిమంది కాలినడకన రాకపోకలు సాగిస్తుంటారు. గత వారం రోజుల కురిసిన భారీ వర్షాలతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుండి నిప్పులు వచ్చాయంటూ స్థానికులు తెలిపారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు, నీటితో నిండి పోయింది. ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ ఏర్పాటు చేయాల్సి ఉన్నా సంబంధిత అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. రోడ్డుకు ఫీటు దూరంలో కూడా లేకపోవడంతో ఏదైనా వాహనంతో వస్తే అంతే సంగతి. దీంతో ట్రాన్స్ ఫార్మర్లకు పక్కన వెళ్ళే ప్రజలు, ప్రక్కనే ఉన్న షాప్‌ల వాళ్ళు భయాందోళ నలకు గురవు తున్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. పైగా ట్రాన్స్‌ఫారమ్ విద్యుత్ వైర్లు రోడ్డు పక్కనే ఉన్నాయి. దీంతో రోడ్డుగుండా వెళ్ళాలనుకునే వారికి ఎప్పుడు ఏమి జరుగుతుం దోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ కు రక్షణ కవచాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికారులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ కు చుట్టూ కంచె వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయడం హర్షణీయం

టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్



మాట్లాడుతున్న కటకం రమేష్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయడం హర్షణీయమని రాష్ట్ర టిఆర్టిఎఫ్ అధ్యక్షులు కటకం రమేష్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఈడీ కలిగిన సీనియర్ ఉపాధ్యాయులకు అర్హత కల్పించాలని కోరారు. 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ నియామకం, విద్యుత్ బిల్లుల బాధ్యత ప్రభుత్వం తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పండిత వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల అప్ గ్రెడేషన్ అనంతరం ఖాళీల్లో విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. ఇటీవల బదిలీలు జరిగి రిలీవ్ కాని స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించి, వారిని వెంటనే రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రావు, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బట్టు. క్రిష్ణారెడ్డి, రుద్రంగి.ప్రవీణ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణ సమత, జిల్లా ఉపాధ్యక్షులు టేకూర్ల సాయిలు, సంఘ బాధ్యులు రవీందర్, సత్యనారాయణ పాల్గొన్నారు

డిఈఓను కలిసిన ఎస్‌జిఎఫ్ కార్యదర్శి



డీఈవోను సన్మానిస్తున్న ఎస్‌జీఎఫ్ కార్యదర్శి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2024 - 26 సంవత్సరానికి గాను స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నూతనంగా ఎన్నికైన ఎం.నాగమణి-పిడి సోమవారం డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా, పుష్పగుచ్ఛంతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా డీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఆటల పోటీల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మండల స్థాయి పోటీలు కచ్చితంగా నిర్వహించి జిల్లా సాయి పోటీలకు పంపాలని అన్నారు. అనంతరం నాగమణి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి మండలంలో టోర్నమెంట్లు నిర్వహించేటట్లు కార్యాచరణ రూపొందించి, మండల, జిల్లా స్థాయి ఎంపికలు పారదర్శకంగా నిర్వహిస్తానని అన్నారు. కార్యక్రమంలో టిజిపేట అధ్యక్షు లు గోపి, ఇందిరా, భారతి పాల్గొన్నారు.

ఐసిడిఎంఎస్ చైర్మన్‌ను కలిసిన మాజీ డిసిసిబి డైరెక్టర్లు, సభ్యులు



చైర్మన్‌ను సన్మానిస్తున్న మాజీ డైరెక్టర్లు, సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఐసిడిఎంఎస్ చైర్మన్ బదావత్ తార చంద్ నాయక్‌ను ఐసిడిఎంఎస్ ఆఫీస్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డిని వారి డిసిసిబి ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో బట్టు నరేందర్ మాజీ డిఎస్‌సీ ఎస్ డైరెక్టర్, మీసాల రవి మాజీ డిసిసిబి డైరెక్టర్, న్యాస రాజేశ్వర్ ఐ సిడిఎంఎస్ డైరెక్టర్, దుబ్బాక రవి కుమార్ న్యాయవాది, టప్ప గంగాధర్ డిఎఫ్‌సిఎస్ డైరెక్టర్, మాజీ ఎంపిటిసి అల్లుళ్ళ బాలగంగాధర్ ఉన్నారు.

ఉత్తర తెలంగాణ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కూరపాటి అరుణ జ్యోతి

నవతెలంగాణ-ఆర్మూర్

ఉత్తర తెలంగాణ పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా కూరపాటి అరుణ జ్యోతిని నియమించినట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బద్దం నర్సారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రంను అందజేశారు. నూతనంగా ఎన్నికైన అరుణ జ్యోతి మాట్లాడుతూ.. బడుగు, బలహీన పేద ప్రజల ముఖ్యంగా బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్విరామ పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి అశోక్, శారద, నాగమణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మినీ బృహత్ పల్లె ప్రకృతి వనం పరిశీలన



ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ లో మీని బృహత్ పల్లె ప్రకృతి వనం ను ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్ సోమవారం సందర్శించి పరిశీలించారు.గతంలో మీని బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల వివరాలను ప్రస్తుతం పకృతి వనంలో ఉన్న మొక్కలు, చనిపోయిన మొక్కల వివరాలను ఈజీఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కల్ని నాటించి రిప్లై చేయాలని సిబ్బందికి సూచించారు. పకృతి వనంలో నాటిన మొక్కల్లో కనీసం 60 శాతం మొక్కలు బ్రతికేలా చూసుకోవాల్సిన బాధ్యత ఈజీఎస్ సిబ్బందిపై ఉందన్నారు. తక్షణమే చనిపోయిన మొక్కల ప్లేస్ లో కొత్త మొక్కలను ఉపాధి హామీ కూలీలతో నాటించాలని సూచించారు. మినీ బృహత్ పల్లె ప్రకృతి వనంలో పెరిగిన పిచ్చి మొక్కల్ని గడ్డి చెత్తాచెదారం తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని ఆయన సందర్శించి పరిశీలించారు.నర్సరీలో పెంచిన మొక్కల వివరాలను, వన మహోత్సవంలో గ్రామంలో నాటిన మొక్కల వివరాలను, ప్రస్తుతం నర్సరీలో నిల్వ ఉన్న మొక్కల వివరాలను పంచాయతీ కార్యదర్శి నరేందర్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కూడా ఎక్కడైనా నాటిన మొక్కలు చనిపోతే వెంటనే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటించాలని కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అరవింద్, ఫీల్డ్ అసిస్టెంట్ అశ్వపతి, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన విద్యార్థి



నవతెలంగాణ-ఆర్మూర్

గత వారంలో నవోదయ ప్రవేశ పరీక్ష రెండవ విడత ఫలితాలలో మామిడిపల్లి నందు గల డ్రీమ్స్ స్టడీ సర్కిల్ నుండి ప్రవేశ పరీక్షకు సన్నద్ధం అయిన యశస్విత్ అనే విద్యార్థి సీటు సాధించినట్టు డైరెక్టర్ అజ్మత్ సోమవారం తెలిపారు. కాగా ఈ విద్యార్థి తండ్రి సతీష్ ముప్కాల్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నట్టు డైరెక్టర్ తెలిపారు.

ఉపాధ్యాయ బృందానికి బహుమతులు అందజేత

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన 1984 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి.. గూండ్ల సాయిలు ప్రస్తుతం సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే విద్యార్థి దశలో స్టేజి ఫియర్‌ను పోగొట్టడానికి గత 38 సంవత్సరాలనుంచి విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం ఉపాధ్యాయ బృందానికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మెమోంటోలను అందజేస్తున్న దృశ్యం

మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పరిధిలోని 9వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ సోమవారం మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లింగాపూర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ప్రతి మొక్కనూ కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ సుగుణ, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, పంపరి లతా శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆర్పీలు పాల్గొన్నారు.



మొక్కలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రభుత్వ స్థలంలో నివాసముంటున్న
పేదలకు పట్టాలివ్వాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న నిరుపేదలకు తక్షణమే పట్టాలివ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీఓ కార్యాలయంలో నాయకులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి శంకర్ గౌడ్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 1 పాండుఫారం ప్రాంతంలో గత పది సంవత్సరాల నుంచి సుమారు 40 కుటుంబాలు ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి తమ నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా.. న్యాయం జరగలేదని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు అధికారులు, స్థానిక నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. నివాస స్థలాలకు పట్టాలివ్వకపోవడం వల్ల తమ ఇండ్లకు కరెంటు మీటర్లు ఇవ్వడం లేదని దాంతో చీకట్లోనే గత పది సంవత్సరాల నుండి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. పైగా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడం వల్ల విషసర్పాలు సైతం సంచరిస్తున్నాయని అన్నారు. మురికి కాలువలు లేక రోడ్లన్నీ బురదమయం అయ్యాయని వివరించారు.

దోమలు విపరీతంగా ఉండడం వల్ల ప్రజలు రోగాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పాండుఫారంలోని ప్రజలకు వెంటనే ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, కరెంటు మీటర్లు ఇవ్వాలని, పిచ్చి మొక్కల్ని తొలగించాలని, రోడ్లు మురికి కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుంత పోషవ్వ, భూదేవి, నాగమణి, శేషాబాయి, దుర్గతి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామ శివారుతో పాటు, దూపల్లి గ్రామ శివారులో గత రెండు మూడు రోజులుగా ఐదు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసినట్లు స్థానిక రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొండివాగు సమీపంలో రెండు, దూపల్లి గ్రామ శివారులో మూడు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్‌ను దొంగిలించారని విద్యుత్ శాఖ సిబ్బంది పేర్కొన్నారు. వర్షాలు తగ్గుముఖం పడుతుండడంతో వ్యవసాయ బోర్ల ద్వారా తమ పంట పొలాలను రక్షించుకోవడానికి రైతులు తాపత్రయపడుతున్న ఈ తరుణంలో ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేయడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు. రాత్రి సమయాలలో పోలీసు యంత్రాంగం ప్రత్యేక పెట్రోలింగ్ చేసి ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేస్తున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని స్థానిక రైతుల పేర్కొంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేస్తున్న దుండగులను గుర్తించడానికి రైతులు, విద్యుత్‌శాఖ సిబ్బంది ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు యంత్రాంగం రాత్రి సమయంలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.



ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్

రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించొద్దు

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్



మాట్లాడుతున్న చింతల శంకర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బీసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం బీసి రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసి రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో చేపట్టనున్న కులగణన ఆలస్యమవుతుందనే నేపంతో స్థానిక సంస్థల ఎన్నికలను బీసీ రిజర్వేషన్లను పెంచకుండానే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ఆరోపించారు. బీసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణలో గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం



సమావేశంలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని గ్రామాల అభివృద్ధిపై జాతీయ అవార్డు కోసం 9 అంశాలపై సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అభివృద్ధి అంశాలపై గ్రామ కార్యదర్శులకు వివిధ అంశాలపై సమీక్ష చేపట్టారు. ప్రతి గ్రామంలో చేపట్టిన పనులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు రాజేందర్‌రావు, రాఘవేందర్‌గౌడ్, సిహెచ్.సాయిలు, నవీన్, సలాం, బి.రాణి, సునీల్ యాదవ్, రాజు, సతీష్‌చంద్ర, శివకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట ఇద్దరు బైండోవర్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన రాహుల్, గోపాల్ ప్రతిరోజు రాత్రి మద్యం సేవించి 100కు డయల్ చేస్తున్నారు. అత్యవసర సమయంలో పోలీసుల స్పందించి 100 డయల్ చేసిన ప్రాంతానికి వెళ్లగా అక్కడినుంచి ఇద్దరు వ్యక్తులు పారిపోతున్నారు. అలాగే గ్రామంలో న్యూసెన్స్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎమ్మార్వో శివ ప్రసాద్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. అత్యవసర సమయంలో మాత్రమే 100కు డయల్ చేయాలని, అనవసరంగా 100కు డయల్ చేసి పోలీసుల విధులకు ఆటంకం కల్పించవద్దని పోలీసులు సూచించారు.



బైండోవర్ చేసిన పోలీసులు

శ్రావణ సోమవారం పూజలు

నవతెలంగాణ-పోతంగల్/ఎల్లారెడ్డి

మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శ్రావణ సోమవారం పూజలు నిర్వహించారు. శివాలయాల్లో అభిషేకాలు చేశారు. దీంతో ఆలయాలు కిటకిటలాడాయి.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలోని నీలకంఠేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఎల్లారెడ్డి వీర సేవ లింగాయత్ మండలాధ్యక్షులు ముత్తి వీరప్ప కుటుంబ సభ్యులు నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులచే అన్నపూజ, మహా రుద్రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నీలకంఠేశ్వర ఆలయ పూజారులు జంగం సంగప్ప, జంగం నీలకంఠం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు ముత్తి రాములు, కవిత, భరత్, విజయ, ప్రవీణ్, సంధ్య రశ్విత తదితరులు పాల్గొన్నారు. పట్టణ భక్తులు పెద్ద ఎత్తున నీలకంఠేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ముత్తి వారి కుటుంబం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రస్తుత రోజుల్లో యువత ద్విచక్రవాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వాహనదారులు అతివేగంగా నడపడం పట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడుపవద్దని సూచించారు. వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.



పోచారం ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యాయత్నం

- మహిళను కాపాడిన మాల్తుమ్మెద గ్రామస్తులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం ప్రాజెక్టులో దూకి మెదక్ పట్టణానికి చెందిన నాగరాణి (33)అనే మహిళ ఆత్మహత్య చేసుకోవడానికి సోమవారం ప్రయత్నించింది. అదే సమయంలో అక్కడ ఉన్న మాల్‌తుమ్మెద గ్రామస్తులు నరేష్, అఖిల్ విషయాన్ని గమనించి నాగరాణిని అక్కడి నుండి కాపాడి స్థానిక ఎస్సై మల్లారెడ్డికి ఫోన్ చేయగా అక్కడికి చేరుకున్న ఎస్ఐ వివరాలు ఆరాతీశారు. మెదక్ పట్టణానికి చెందిన నాగరాణి కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకోవడానికి పోచారం ప్రాజెక్టు వద్ద ప్రయత్నించగా గమనించిన గ్రామస్తులు ఆమెను తీసుకువచ్చి పోలీసులకు అప్పగించడంతో స్థానిక ఎస్ఐ మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా సమాచారం అందజేశారు. కుటుంబ సభ్యులు రావడంతో ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ మల్లారెడ్డి తెలిపారు. నాగరాణి ప్రాణాపాయస్థితిలో ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



నాగరాణిని కాపాడుతున్న యువకులు

బోధన్ పట్టణంలో సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల బస్తీ దవాఖానాను, అచన్‌పల్లిలో మురుగు కాలువలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. కొన్ని వార్డులలో మురుగు కాలువల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. వర్షాల కారణంగా రహదారులు బురదమయం అయ్యాయని, రోడ్లపై మొరం వేయించి నడవడానికి వీలుగా చర్యలు చేపడతామని అన్నారు. మున్సిపాలిటీలోని చెత్త సేకరించే వాహనాల మరమ్మతులు త్వరలో చేపడతామని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, కౌన్సిలర్లు మీరు నజీర్ అలీ, శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

లింగంపేట్‌ను పర్యాటక కేంద్రంగా మారుస్తాం

- ఇన్ఫోసిస్ చైర్మన్ కల్పన రమేష్

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తామని ఇన్ఫోసిస్ సంస్థ చైర్మన్ కల్పనా రమేష్ అన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని పలు చారిత్రక కట్టడాలను ఆమె పరిశీలించారు. మండల కేంద్రంలోని చారిత్రక కట్టడాలైన గాలికి ఊగే గజస్థంభం నాగేశ్వర ఆలయం ముందు ఉండడంతో ఆసక్తితో తిలకించారు. గ్రామ సమీపంలోని జగన్నాథ గుట్టపై ఉన్న శివాలయం, శెట్టిపల్లి శివాలయం, అయ్యప్పల్లి గ్రామ సమీపంలోని ప్రభుస్వామి ఆలయాలను ఆమె సందర్శించి వాటి వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. లింగంపేట్ మండల కేంద్రంలోని చారిత్రక కట్టడాలను పర్యాటక కేంద్రాలుగా మార్చవచ్చునన్నారు. ప్రతి ఆలయానికి చరిత్ర ఉందన్నారు. భావితరాలకు చరిత్రను తెలియడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటికే మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని నాగన్నగారి మెట్ల బావిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నట్టు వివరించారు. అలాగే మిగతా ఆలయాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆమె వెంట ఎంపీడీవో నరేష్, రామ్, లింగాగౌడ్ తదితరులున్నారు.



చారిత్రాక కట్టడాలను పరిశీలిస్తున్న చైర్మెన్

దేశభక్తి పెంపొందించేందుకే హర్‌ఘర్ తిరంగా

- జిల్లా ప్రజలందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి
- కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణా తార

నవతెలంగాణ-కామారెడ్డి

బీజేపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీ బీజేపీ జిల్లా కార్యాలయం నుండి సిరిసిల్ల రోడ్డు, స్టేషన్ రోడ్డు, కమాన్, నిజాంసాగర్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ వద్ద సాముహిక జనగణమన పాడి కార్యక్రమాన్ని ముగించారు. ఈ బైక్ ర్యాలీని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా దేశభక్తి పెంపొందించేందుకే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారని అన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



బైక్‌ర్యాలీలో పాల్గొన్న పలువురు

స్వాతంత్ర్య వేడుకలకు రైతులు

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని హంగర్గఫారానికి చెందిన ఎం.దిలీప్ కుమార్, హెగడోలికి చెందిన అర్జున్‌రావు దుమాలే అనే రైతులు జిల్లాలోని నాబార్డ్ సహాయంతో నడిచే 9రైతు ఉత్పత్తి సంఘాలలో ఒకటైన బోధన్ ఏకచక్రపుర కిసాన్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో 9 మందిలో, వీరిద్దరికీ స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం అందింది. వారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి ఈ నెల 13న బయలు దేరుతున్నట్టు తెలిపారు.

డీలర్ల కేటాయింపులో
అవకతవకలు జరిగితే సహించం

- రాతపరీక్ష, మౌఖిక పరీక్షలో అర్హత సాధించిన వారికి మాత్రమే రేషన్‌షాపు కేటాయించాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

రేషన్ దుకాణం డీలర్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకుని రాత పరీక్ష, మౌఖిక పరీక్షలో అర్హత సాధించిన వారికి మాత్రమే రేషన్ షాపు కేటాయింపు ఉంటుందని అన్నారు. అవినీతి రహిత కామారెడ్డి కోసం ప్రతి బీజేపీ కార్యకర్త ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వీపుల్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నరేందర్, నాయకులు అనిత, వేణు, వెంకట, చారి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణ చదును

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం ప్రైమరీ పాఠశాల ఆవరణలో గుంతలు ఏర్పడి నేరు నిండుకోవడంతో ఆవరణను చదును చేయించడానికి గ్రామస్తులు, గ్రామ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుంతల్లో మొరం వేయించి ట్రాక్టర్‌తో చదును చేయించారు. ఈ కార్యక్రమానికి గ్రామపెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, గ్రామ కార్యదర్శి బి.రాణి తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులను నిలువు దోపిడీ చేసిన బీడీ టేకేదార్‌ను తొలగించాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నా
- కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

బీడీ కార్మికులను దోపిడీ చేస్తున్న బీడీ టేకేదార్‌ను తొలగించాలని బిఎల్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమకొండ మండల అంచనూర్ గ్రామ బీడీ టేకేదార్ తుమ్మ రామస్వామి బీడీ కార్మికులను నిలువు దోపిడీ చేశాడని తెలిపారు. అవినీతి టేకేదార్‌ను తొలగించి కార్మికులు కోరుతున్న టేకేదార్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టీయూ రాష్ట్ర నాయకులు సాయి, బీడీ కార్మికులు, గోదావరి, సిద్దమ్మ విజయ, లక్ష్మి, మల్లిక, శిరీష, హేమలత, శ్రీ కన్య, హంస, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు